జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 5 | మార్చి | 2025 ◆ పేజీలు : 5

## మణుగూరు నుండి చర్లకు పడవ ప్రయాణాన్ని పరిశీలించిన కలెక్టర్..

చర్ల ఇసుక రీచ్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



2 లో...



2 లో..

# తప్పటడుగులు

విద్యార్థుల టీనేజ్ దశ తల్లిదండ్రులకు పరీక్షకాలంగా మారింది. ప్రస్తుతం యువత ఆధునిక పోకడలను అవలంబిస్తుంది. టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు ఈ కల్చర్ కు అలవాటు పడుతున్నారు. జల్సాల కోసం దేనికైనా వెనుకాడటం లేదు. చెడుస్నేహాలు వీరిని పక్కదారి పట్టిస్తు న్నాయి. చిన్న చిన్న విషయాలకే వివాదాలకు దిగడం, తోటి వారిని గాయపర్చడం, నేరపూరిత స్వభావం అలవాటు చేసుకోవడం, గ్యాంగ్ లుగా ఏర్పడి ఇతరులను బెదిరించడం, దురలవాట్లకు లోను కావడం వంటివి తరచూ జరుగుతున్నాయి. తమ ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోయిన ఘటనలు జిల్లాలో చోటుచేసుకుంటున్నాయి.

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

పెడదారిలో టీనేజర్స్..

చెడు స్నేహాలతో జీవితం అంధకారం

మంచి మైత్రిబంధంతోనే ఉజ్వల భవిష్యత్

తల్లిదండ్రుల శ్రద్ధ అవసరమంటున్న నిపుణులు

## హేమచంద్రాపురం టూ ఆంధ్రా...

రేషన్ దందా లో ఆ చక్రాల సింహూడు స్టైలే వేరు..

-రేషన్ బియ్యం లోడులన్నీ ఇంట్లో

-లెక్కలేని రేషన్ బియ్యం బస్తాలున్నా పట్టని అధికారులు



**లక్ష్మీదేవిపల్లి , మార్చి 04 ప్రజాజ్యోతి:**

రేషన్ బియ్యం చౌక దుకాణం వద్ద పోయడమే ఆలస్యం.. అక్రమ తరలింపుకు పునుకుంటూ దందాను కొనసాగిస్తుండం...ప్రభుత్వం నుండి పేదవారికి వచ్చే రేషన్ బియ్యంను నొక్కెస్తూ పందికొక్కులా దోచుకుంటాడు. ఈ చక్రాల సింహూడు...ఇతనికి రేషన్ ఫాపు లేదు...రైతు కూడ కాదు...ఇటు బియ్యం వ్యాపారీ కూడా కాదు కాని ఆ ప్రాంతంలో రేషన్ బియ్యం దందాలో ఆయనదే రాజ్యం..అక్రమదందా అంతా ఆయన ఇంట్లోనే.. చక్రాల సింహుడు ఇంట్లో ఆక్రమంగా నిలువ ఉంచిన రేషన్

మిగతా 2 లో...

## కార్మికులు భయపడాల్సిన అవసరం లేదు

–కార్మికులను బదిలీ చేయవద్దు

–పూసపల్లి ఓసి ప్రారంభించాలి

–కార్మికులకు ఆండగా ఉంటా

–జెకె5 ఓసిని సందర్శించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, మార్చి 4, ప్రజాజ్యోతి:**

జెకె 5 ఓసి బంద్ అవుతుందని అధికారులు చెప్పినంత మాత్రన కార్మికులు భయపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే జెకె5 ఓసిని సందర్శించి అక్కడి పరిస్థితులను జియం, ఓసి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జెకె5 ఓసిలో పని చేసే కార్మికులను ఇతర ఏరియాలకు బదిలీలు చేయవద్దని, పూసపల్లి ఓసి ప్రారంభం అయ్యేంతవరకు జెకె5 ఓసిని కొనసాగించాలని కోరారు. సింగరేణి కార్మికులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇల్లందు ఏరియా మనుగడ కోసం తాను నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇల్లందు ఏరియా జెకె 5 ఓసి కొనసాగింపు, పూసపల్లి ఓసి కోసం సియం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులను కలిసి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, దొడ్డ డానియల్, ఐఎన్టియుసి, కాంగ్రెస్ నాయకులు, సింగరేణి అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

-ఇల్లందులో 4 పరీక్ష కేంద్రాలు

-పరీక్ష రాయనున్న 1880 మంది విద్యార్థులు

-ప్రథమ 933, ద్వితీయ 947 మంది విద్యార్థులు

-5 నిముషాలు ఆలస్యమైన అనుమతి

-ప్రకటించిన ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ

-పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు వసతులు

-మంచినీరు, మెడికల్ సౌకర్యాలు ఏర్పాటు

-ఇబ్బందులు పడకుండా పరీక్షలు రాయాలని డిఐఓ సూచన

-నేటి నుంచి ఇంటర్ పరీక్షలు



**ఇల్లందు, మార్చి 4, ప్రజాజ్యోతి:**

నేటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు ఎన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఇల్లందులో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల, తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల, సాహితీ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులు 933, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 947 మంది పరీక్షలు రాయనున్నారు. కాగా గతంలో ఉన్న ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతి లేదనే దానిని సడలిస్తూ 5 నిముషాల వరకు ఆలస్యమైన పరీక్ష రాసేందుకు అనుమతి

మిగతా 2 లో...

# మణుగూరు నుండి చర్లకు పడవ ప్రయాణాన్ని పరిశీలించిన కలెక్టర్..

### చర్ల ఇసుక రీచ్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 4, ప్రజాజ్యోతి :*

మణుగూరు నుండి గోదావరి నదిపై పడవ ప్రయాణం ద్వారా చర్లకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రయాణించారు. మంగళవారం మణుగూరు పర్యటన అనంతరం కలెక్టర్ గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి, మణుగూరు మల్లేపల్లి నుండి పడవ ద్వారా చర్ల మండలం పెద్దిపల్లి కు ప్రయాణించారు. అనంతరం చర్లలో వీరాపురం, మొగళ్ళపల్లి , చింతకుంట ఇసుక రీచులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రీచ్ లలో రెవెన్యూ, మైనింగ్ , టిఎస్ఎండి లు ఇసుక రవాణా ద్వారా వచ్చే రెవెన్యూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, రెవెన్యూ ను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచుల్లో నిల్వ ఉన్న ఇసుక స్టాక్ నిల్వలను పరిశీలించారు. ఇసుక రీచుల్లో స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. సొసైటీలు ఇసుక రవాణా ద్వారా రెవెన్యూ చేకూర్చాలని సూచించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ శ్రీనివాస్ , మైనింగ్ శాఖ అధికారి దినేష్ , సొసైటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి...)

ఇవ్వడం జరుగుతుందని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎన్ని రకాల వసతులతో పాటు మంచినీరు, మెడికల్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, ఇబ్బందులు లేకుండా పరీక్షలు రాయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర రావు తెలిపారు.

## హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టొద్దు

**వెంకటేశ్వరరావు,**

**జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, భద్రాద్రి కొత్తగూడెం**



ఇంటర్ విద్యార్థులను ఫీజుల పేరుతో హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయవద్దు. ఏ కళాశాల అయిన ఫీజుల కోసం ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ఒకవేళ విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వకుండా ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని, నెట్ సెంటర్ వద్దకు వెళ్లి ప్రదమ సంవత్సర విద్యార్థులు 10వ తరగతి హాల్ టికెట్ నెంబర్, డేట్ అఫ్ బర్త్ చెప్పి హాల్ టికెట్ పొందవచ్చన్నారు. అదేవిదంగా ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఇంటర్ ప్రధమ సంవత్సర హాల్ టికెట్ నెంబర్, డేట్ అఫ్ బర్త్ ద్వారా హాల్ టికెట్ తీసుకోని పరీక్షలు రాయవచ్చు. ముఖ్యంగా అడ్మిషన్ల కోసం ముందుగా ఎలాంటి కళాశాల ఫీజు చెల్లించనవసరం లేదని, కేవలం పరీక్ష ఫీజు చెల్లిస్తే సరిపోతుందని చెప్పి, పరీక్షల సమయంలో ప్రభుత్వం స్కాలర్షిప్ మంజూరు చేయలేదని కళాశాల ఫీజులు చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిస్తే విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటాం. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయవద్దు.

# హేమచంద్రాపురం టూ ఆంధ్రా...





(మొదటి పేజీ తరువాయి...)

బియ్యంను పట్టుకునేందుకు ధైర్యం చేయని అధికారులు.. ఇలా చెప్పుకుంటూ పోతే అతని రేషన్ బియ్యం దందాలకు అడ్డు అదుపులేకుండా పోతుంది. పట్టపగలు రాత్రిళ్లు అనే తేడాలుండవు. రేషన్ బియ్యం కోటా ప్రారంభమైన దగ్గర నుండి 10, 15 రోజుల వరకు ఈ దందా యదేచ్ఛగా కొనసాగిస్తుంటారు. ఇక్కడికి అధికారులు వచ్చి మాముళ్లు తీసుకుని వదిలేస్తారనేది బహిరంగ రహస్యం.. అందరు అధికారులు తెలుసు నన్ను ఎవరు పట్టుకోరు. పట్టుకున్నా వదిలేస్తారనే ధీమాతో ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. ఆక్రమ దందాలో ఆరితేరిన అతనిని పట్టుకోవాలంటే అధికారులు జంకుతారని తన అనుచరులు, స్నేహితుల వద్ద గొప్పలు చెప్పుకోవడం ఈ చక్రాల సింహూడు స్టైల్..

లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురంకు చెందిన వ్యక్తి అక్రమ రేషన్ బియ్యం దందాలో ఎదురులేకుండా అధికారులంటే భయంలేకుండా యథేచ్ఛగా అక్రమ రేషన్ దందాను కొనసాగిస్తూ అధికారులకు సవాల్ విసురుతుండటం విశేషం. అధికారులు నా వద్దకు వస్తారు నేను ఇచ్చిన మాముళ్లు తీసుకుంటారు. అందరు అధికారులకు నేను సుపరిచితుడినే నన్నెవరు పట్టుకుంటారని తన తోటి స్నేహితులు, స్థానికులతో అంటూ ఎవరికి చెప్పినా నన్ను ఏ అధికారి ఎం చేయలేరని కాలర్ ఎగురవేస్తూ చెబుతారని చర్చించుకోవడం గమనార్హం. గతంలో ఇదే వ్యక్తి అక్రమంగా రేషన్ బియ్యం నిలువలను కలిగి ఉన్నాడని ఆరోపణలపై అధికారులు పట్టుకుని రేషన్ బియ్యం బస్తాలను సీజ్ చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. అయినా సరే అక్రమ రేషన్ బియ్యం వ్యాపారంకు హేమచంద్రపురంలోని తన సొంత ఇంటినే అడ్డాగా చేసుకున్నారంటే చెప్పవచ్చు. ఆ దందా చేయడానికి ధైర్యాన్ని అధికారుల అండతోనే అనే విమర్శలు ఉన్నాయి. పగలు రాత్రి తేడాలుండవు రేషన్ సరుకు సరఫరా ప్రారంభమైన తరువాత మనోడి దందాకు అడ్డు అదుపు ఉండదూ.లబ్దిదారుల నుండి వసూళ్లు చేయడానికి మధ్య వర్తులను పెట్టుకుని తక్కువ కొనుగోలు చేసి వందలాది బస్తాలు టన్నుల లెక్కలను సరి చూసుకుని రోజుకు కొన్ని టన్నుల చొప్పున రేషన్ బియ్యం ఆక్రమ రవాణాకు పాల్పడుతుండటం విశేషం. పౌరసరఫరా శాఖ అధికారులు చక్రాల సింహూడుని పట్టుకుంటారో లేదో అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆక్రమ రేషన్ బియ్యం దందాను అరికట్టి పేదల బియ్యం పేదలకు చెందేలా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటాం : సివిల్ సప్లై డీ.టి వి. మహేష్

లక్ష్మీదేవిపల్లి మండలంలో రేషన్ బియ్యం అక్రమంగా తరలుతున్నట్లు ఇప్పటికైతే ఎలాంటి సమాచారం లేదు. సమాచార లోపం ఏర్పడింది. గ్రామాల్లో ఎవరైనా సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రేషన్ బియ్యం సక్రమంగా లబ్ధిదారులకు అందాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ఉండాలని మండలంలోని డీలర్లను కూడా హెచ్చరిస్తున్నాం. రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు.పేదల బియ్యం పక్కదారి పడుతుంటే చూస్తూ ఊరుకోబోము. కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని సివిల్ సప్లై డిటి . మహేష్ ప్రజాజ్యోతికి వివరణ ఇచ్చారు.

# తప్పటడుగులు



*భద్రాచలం ,మార్చి 4, ప్రజాజ్యోతి :*

విద్యార్థుల టీనేజ్ దశ తల్లిదండ్రులకు పరీక్షకాలంగా మారింది. ప్రస్తుతం యువత ఆధునిక పోకడలను అవలంభిస్తుంది. టెన్త్, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు ఈ కల్చర్ కు అలవాటు పడుతున్నారు. జల్సాల కోసం దేనికైనా వెనుకాడటం లేదు. చెడుస్నేహాలు వీరిని పక్కదారి పట్టిస్తు న్నాయి. చిన్న చిన్న విషయాలకే వివాదాలకు దిగడం, తోటి వారిని గాయపర్చడం, నేరపూరిత స్వభావం అలవాటు చేసుకోవడం, గ్యాంగ్ లుగా ఏర్పడి ఇతరులను బెదిరించడం, దురలవాట్లకు లోను కావడం వంటివి తరచూ జరుగుతున్నాయి. తమ ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోయిన ఘటన లు జిల్లాలో చోటుచేసుకుంటున్నాయి.

#### వృత్తిపరమైన ఒత్తిళ్లతో అశ్రద్ధ


తల్లిదండ్రులు వృత్తిపరమైన ఉద్యోగ, ఉపాధి సంబంధిత ఒత్తిళ్లతో పిల్లలతో ఎక్కువ సమయం గడప లేకపోతున్నారు. దీంతో వారు తమ మిత్రుల్లోని చెడు అలవాట్లకు బానిసైన వారిని ఆశ్రయిస్తున్నారు. ఆలోచన ధోరణిలో మార్పులు వస్తున్నాయి. సరైన సమయంలో కుటుంబ పెద్దలు గుర్తించ క పోవ డ ంతో గంజాయి, డ్రగ్స్ ఆల్కహాల్కు బానిసవుతున్నారు. యువత మంచి భవిష్యత్తును కోల్పోతున్నారు. తల్లిదండ్రులు ముందుగా గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మానసిక వైద్యనిపుణు లు సూచిస్తున్నారు.

#### ఏం చేస్తున్నారో.. పరిశీలించాలి

పిల్లలు పాఠశాలలకు వెళ్లి వచ్చిన తర్వాత ఏం చేస్తున్నారు.. తన మిత్రులు ఎలాంటివారు, సహవాస బంధాలు ఎలా ఉన్నాయి? వంటివి తల్లిదండ్రులు పరిశీలించాలి. చెడు వ్యసనాలపై పయనించకుండా శ్రద్ధ వహించాలి. టీనేజ్ యువత మంచి మిత్రుల తో స్నేహం చేయాలి. పిల్లల ప్రవర్తనలో తేడా కనిపిస్తే కౌన్సెలింగ్ నిర్వహించాలి. చదువు, సత్ప్రవర్తన కలిగిన మంచి స్నేహితులను పెంపొందించు కోవడం ద్వారా దారి తప్పకుండా కాపాడవచ్చని నిపుణులు చెబుతున్నారు.

### నైతిక విలువలు నేర్పాలి

**కోట దేవదానం, బార్ ప్రెసిడెంట్ భద్రాచలం**



చిన్నప్పటి నుంచి పిల్లలకు నైతిక విలువలపై అభిరుచిని ఏర్పర్చాలి. పెద్దలను గౌరవించడం, మంచి అలవాట్లను పెంపొందించుకోవడం నేర్పాలి. ఇంటర్నెట్ కూ దూరంగా ఉంచాలి. మద్యం, గంజాయి, సిగరెట్లు మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే నష్టాలను అవగాహన కల్పించాలి.

### తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలి

**డాక్టర్ ముదిగొండ రామకృష్ణ ,**

**సూపరింటెండెంట్, ఏరియా హాస్పిటల్**



టీనేజ్ వయసు పిల్లల పట్ల తల్లిదండ్రులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలి. మితిమీరిన క్రమశిక్షణ కూడా మంచిది కాదు తగిన స్వేచ్ఛనిస్తూనే దురలవాట్లకు దూరంగా ఉండేటట్లు చూడాలి. అవసరమైతే ఆయా అంశా లపట్ల కౌన్సిలింగ్ ఇప్పించాలి.

# నేటి నుండి ఇంటర్ పరీక్షలు

## సర్వం సిద్ధం చేసిన అధికారులు

### విద్యార్థులు ఒత్తిడికి లోను కావొద్దు : డిఐఈఓ హెచ్. వెంకటేశ్వరరావు





**భద్రాచలం , మార్చి 4, ప్రజాజ్యోతి :**

ఇంటర్మీడియట్ పరీక్షలు నేటితో ప్రారంభం అవుతుండడంతో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేశారు. నేటి నుంచి మొదటి, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షలు మొదలవుతున్నాయి . భద్రాద్రి జిల్లా మొత్తంగా 36 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డిఐఈఓ హెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు . మొత్తం 19258 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాస్తుండగా దింట్లో మొదటి సంవత్సరం చదివే పిల్లలు 9255 ,రెండవ సంవత్సరం చదివే పిల్లలు 10003 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు . ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులంతా కేంద్రాలకు ఉదయం 8:45 గంటల వరకు చేరుకోవాలని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు తెలిపారు . ఒక్కనిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్లోకి అనుమతించమని . గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని భారీ బందోబస్తు నుడుమ ఎగ్జామ్స్ నిర్వహించాలని ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఆదేశించారు. దింతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఐఈ వో హెచ్ వెంకటేశ్వరరావు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే భద్రాద్రి జిల్లాలోని పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ఏ ఎన్ ఎం లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . పరీక్ష నిర్వహణకు ప్రతీ కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంట్ అధికారులను నియమించారు. జిల్లాలో 2 ఫ్లయింగ్, 3 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు డిఐఈఓ తెలిపారు . కేంద్రాల చుట్టూ ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయా లని ఇప్పటికే సంబంధిత అధికారులకు డిఐఈఓ ఆదేశాలు జారీ చేసారు . కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించనున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడుపనుంది. 5 నుంచి 25వ తేదీ వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్లు ఆదేశించారు. కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఇప్పటికే హాల్ టికెట్లు ఇచ్చా రు. ఆన్లైన్లో కూడా ఫోన్ నంబర్స్ ఓటీపీ సహాయంతో హాల్ టికెట్స్ తీ సుకునేలా అవకాశం కల్పించారు. మంగళవారం డీఐఈవో హెచ్ వెంకటేశ్వర్లు డీఈసీ సభ్యులతో కలిసి పలు పరీక్ష కేంద్రా లను పరిశీలించారు. అనంతరం డిఐఈఓ హెచ్ వెంకటేశ్వరరావు ప్రజాజ్యోతి తో మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి లోనుకావొద్దని .. పరీక్షలు ప్రశాంతంగా రాయాలని విద్యార్థులకు సూచించారు .

## కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు




**ఇల్లందు, మార్చి 4, ప్రజాజ్యోతి :**

కృషి, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని నిట్ వరంగల్ ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) పాల్వంచలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్, జన విజ్ఞాన వేదిక భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కృషి, పట్టుదల, నిబద్ధత, కఠోరశ్రమ, అకుంఠిత దీక్ష ఉంటే ఎంచుకున్న రంగంలో విజయం సాధించవచ్చని, కొందరు అతి సామాన్య కుటుంబం నుంచి వస్తారని, వాళ్ల కృషి వారిని అందరికన్నా ఉన్నతంగా నిలబెడుతుందని పేర్కొన్నారు. నేటి ఈ టెక్నాలజీ యుగంలో కూడా కొన్ని గ్రామాలలో చేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలతో అమాయకులైన వారి ప్రాణాలు తీస్తున్నారని, చదువుకున్న ప్రతి విద్యార్థి తమ గ్రామాల్లో ఇటువంటి మూఢనమ్మకాలపైన ప్రజలను జాగృతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, ఎస్సీ ఉమెన్స్ కాలేజ్ లెక్చరర్ రాజ్యలక్ష్మి, జన విజ్ఞాన వేదిక వైస్ ప్రెసిడెంట్ ఆర్. వెంకటేశ్వర్ రావు, కస్తూరి కళాశాల వైస్ ప్రిన్సిపల్ జె. మాధవి, విజయ, ప్రసాద్, డా. టి. అరుణ కుమారి, డి. రమేష్, డా. కొండలరావు, డా. స్వరూప రాణి, పారెల్లి శ్రీనివాస్, శ్రీనివాసరావు, కోటగిరి రాంబాబు, దీపిక, విమల, కావ్య, హారిక, ధర్మారావు, శ్రీను, కమలాకర్, మధు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అభిమన్యు**




**భద్రాచలం టౌన్, మార్చ్ 4, ప్రజాజ్యోతి :**

ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, పరీక్షలు సజావుగా నిర్వహించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అభిమన్యు డిమాండ్ చేశారు .మంగళవారం భద్రాచలం పట్టణంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉండడంతో విద్యార్థులు పరీక్ష హాల్లో అసౌకర్యానికి గురవుతారని , అందుకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు , తాగడానికి మంచినీరు ప్రతి గదిలో ఏర్పాటు చేయాలని, నిబంధనల పేరుతో విద్యార్థులను ఇబ్బందుల గురిచేయ వద్దని , అలాగే వారికి మరుగుదొడ్లు కూడా శుభ్రంగా ఉంచే విధంగా చూడాలని, విధుల నిర్వహిస్తున్న సిబ్బందికి సైతం అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . అలాగే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లే సందర్భంలో అన్ని రకాల ప్రజలు వాహనదారులు కూడా సహాయ సహకారాలు అందించాలని , ఆర్టీసీ బస్సులు సైతం విద్యార్థుల పరీక్షల సమయానికి అనుగుణంగా నడపాలని , ప్రైవేటు యాజమాన్యాలను కూడా విద్యార్థులను పరీక్షలకు దూరం చేసే పద్ధతులకు భిన్నంగా వ్యవహరించాలని , హాల్ టికెట్లను అందరికీ అందించాలని , విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన విద్యార్థులు ఒక్కరిలో ఎవరైనా పరీక్ష రాయడానికి ఇబ్బందులకు పడ్డ ఎస్ఎఫ్ఐ తరఫున పరీక్షా కేంద్రం వద్దనే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా ఈ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఎస్ఎఫ్ఐ కోరుకుంటుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగకృష్ణ , జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర, సాయి, కిరణ్, సుమన్ , చందు తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల మహిళ అధ్యక్షులు గా తుమ్మల రాణి



**భద్రాచలం టౌన్, మార్చ్ 4, ప్రజాజ్యోతి :**

భద్రాచలం మాల మహానాడు మండల మహిళ అధ్యక్షులు గా తుమ్మల రాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం పట్టణ అధ్యక్షుడు దేగల శివ ఆధ్వర్యంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లడి పౌల్ రాజ్ భద్రాచలం మండల మహిళా అధ్యక్షురాలుగా తుమ్మల రాణిని, మండల కార్యదర్శిగా కుందమల్ల సంధ్య ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం పౌల్ రాజ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్ పరిశీలించాలని, దీనివల్ల మాలలకు ఎక్కువ అన్యాయం జరుగుతుందని, ఆనాడు మాలలు తిని తినక వారి పిల్లలని ఉన్నత చదువులు చదివించగా, దీనికిగాను మాలలు ఎక్కువ ఫలాలు అందుకుంటున్నారు. అనడం అవాస్తవం అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు పుష్పలత, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు గంధం కల్పన, దేగల వెంకటమ్మ, తుమ్మల విజయ, బట్టు లక్ష్మి, అల్లడి జయ,దేగల భారతి, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి లాలయ్య పాల్గొన్నారు .

## పంచాయతీ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

**– కనీస వేతనం 26,000 ఇవ్వాలి**

**–సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి**



**భద్రాచలం టౌన్, మార్చ్ 4, ప్రజాజ్యోతి :**

గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంపీ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవరించి నూతన జీవోలు ఉన్నప్పటికీ 12 నుంచి 18 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు కనీస వేతనాలను సవరిస్తూ జీవో విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్య కారణంగా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా జీఓ ను సవరించి 26,000 కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో పని చేస్తే కార్మిక కుటుంబాలలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని పెన్షన్లు మంజూరు చేయాలని తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, రిటైర్మెంట్ తర్వాత కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని నర్సారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కార్మికులు శ్రీనివాస్, సాయి, చెన్నకేశవులు, అనసూయ, సుశీల, రజినీకాంత్, గురవమ్మ ,వెంకటమ్మ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మైరాడ ఆధ్వర్యంలో రైతులకు చెరువు పూడికతీత పై అవగాహన



**బూర్గంపహాడ్ మార్చి 4 (ప్రజా జ్యోతి ):**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని గల గోపాలపురం గ్రామంలో ఐటిసి పిఎస్పిడి ఆర్థిక సహకారంతో ఎమ్మేస్కే మైరాడ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చెరువు పూడికతీత పనులు, వాటి ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మైరాడ ప్రాజెక్టు అధికారి అజయ్ మాట్లాడుతూ రైతులు చెరువు మట్టిని తమ పొలంలో పోసుకోవాలని దీనివల్ల భూమి లో అదును పెరిగి భూమి సారవంతం పెరిగి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మైరాడ ప్రాజెక్టు అధికారి అజయ్, ఈ సురేష్ బాబు, సాంబశివరావు, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన

**భద్రాచలం, మార్చి 4, ప్రజాజ్యోతి :**

భద్రాచలం ఆర్టీవో యూనిట్ కార్యాలయంలో రోడ్డు భద్రతకు సంబంధించి వాహనదారులకు ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య మంగళవారం అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్, సీటుబెల్టు వాడే విధానం, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి అవగాహన కల్పించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, ఫోర్ వీలర్స్ సీటు బెల్టు ధరించాలని, వాహనపత్రాలు కలిగి ఉండాలని, లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



*భద్రాచలం, మార్చి 4, ప్రజాజ్యోతి :*

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలి గోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

## ఘనంగా లైన్మెన్ దినోత్సవ వేడుకలు



*బూర్గంపహాడ్, మార్చి 04, ప్రజా జ్యోతి :*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్ల గోమ్మూరు సబ్ స్టేషన్లో లైన్ మెన్ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భద్రాచలం డిఈ జీవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిల్లో విద్యుత్ సరఫరా చేసేందుకు లైన్ మెన్ క్షేత్రస్థాయిలో పనిచేసే యుద్ధ వీరుల ఆన్ మ్యాన్డ ఆర్టిషన్ జేఎల్ఎం , ఏఎల్ఎం, ఎల్ఎం, ఎస్ఎల్ఐ, ఎఫ్ఎం, ప్రతి ఒక్కరని ప్రశంసించారు. ప్రమాదం జరగకుండా పనులు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచన చేశారు. అనంతరం అవార్డులు అందజేశారు. ఉన్నతాధికారులకి క్రింద స్థాయిలో పని చేస్తున్న వారి భద్రతే సంస్థ కి ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సంస్థ నియమ నిబంధనలు పాటించి పనిచేయాలని అన్నారు. సీఎండీ ఏంతో సహకారాన్ని అందిస్తున్నారని,ఈ భాగం లోనే లైన్మెన్ దివాస్ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ వేణు, ఏఏఈ ఉపేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీపాల్ రెడ్డి విజయం



*టేకులపల్లి,మార్చి04,ప్రజాజ్యోతి :*

నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పిఆర్టియు సంఘం అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచారు. మంగళవారం పిఆర్టియు టేకులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుని స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి ని గెలుపుకే ఓట్లు వేసినా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు. ఉపాధ్యాయుల కష్టనష్టాలలో వెన్నుండి ముందుకు నడిపిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయనిర్మల, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి మోతిలాల్, బి రమేష్ బాబు, జిల్లా నాయకులు టి బాలాజీ, డిపన్న లాల్, శివలాల్గారు శంకర్, సైదులు, నాగలక్ష్మి, మురళీ ధరర్రావు, వెంకట్ రెడ్డి, స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ పై ఉన్న శ్రద్ధ - మహిళా రక్షణ పై ఉండదా..?

**– జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు.. తోటమల్ల రమణమూర్తి**



*భద్రాచలం, మార్చి 4, ప్రజాజ్యోతి :*

రోజురోజుకు దేశంలో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలపై శ్రద్ధ చూపని కేంద్ర ప్రభుత్వం, దళితుల వర్గీకరణపై ప్రత్యేక దృష్టి సారించడం అభ్యంతరకరమని భద్రాద్రి కొత్తగూడెం జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అన్నారు. మంగళవారం భద్రాచలం పట్టణంలోని గిరిజన అభ్యుదయ భవనంలో భద్రాచలం మండల జాతీయ మాల మహానాడు మహిళా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షులు రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, పలువురు నాయకులతో కలిసి భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గిరిజన అభ్యుదయ భవనంలో జిల్లా మహిళా నాయకురాలు మద్దెటి జయమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ చింతిర్యాల రవికుమార్ మాట్లాడుతూ దళితులంతా ఐక్యతగా ఉండి రిజర్వేషన్ శాతాన్ని పెంచేలా ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలని కోరారు. జిల్లా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన రమణమూర్తి జిల్లాలో అన్ని మండలాల్లో పర్యటిస్తూ దళితుల సమస్యలను వెలికితీస్తూ మాలల అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ దేశంలో మహిళలపై అఘాయిత్యాలు, ఆకృత్యాలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం తమకేమీ పట్టనట్లు చోద్యం చూస్తుండటం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం మహిళ చట్టాలను అమలు చేయడంలో జాప్యం చేస్తూ, దళితుల వర్గీకరణ పై ప్రత్యేక శ్రద్ధ చూపడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ పై దృష్టి సారించడం మాని, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితులంతా ఐక్యతగా ఉండి రిజర్వేషన్ శాతాన్ని పెంచుకునేలా కృషి చేయటానికి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడేళ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమే ష్,జిల్లానాయకురాలు శెట్టి జయ మ్మ, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కారంపూడి సాల్మన్, పలువురు మహి ళా నాయకురాళ్లు, నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్టకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కోరం సురేందర్



*టేకులపల్లి, మార్చి 04, ప్రజాజ్యోతి :*

మండలంలోని బిల్లుడుతండ పంచాయతి రామకిష్టపురం గ్రామం నందు బొడ్రాయి, ముత్యాలమ్మ, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్టకు శంకుస్థాపన కార్యక్రమానికి మంగళవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శంకర్,.బోస్,చిన్న, బిచ్చ రమేష్, బిక్కు, హతిరాం, గుగులోత్ రమేష్, రాజు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు 25శాతం రాయితీ

**బూర్గంపాడు తహసిల్దారు ముజాహిద్**

*బూర్గంపహాడ్, మార్చి 4, ప్రజా జ్యోతి :*



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఎల్ఆర్ఎస్ –2020 లో దరఖాస్తు చేసుకున్న (ఇంటి స్థలం కోసం) వారికి రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీ ఇస్తోందని బూర్గంపాడు తహసిల్దారు ముజాహిద్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 20న విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్–28 ద్వారా ఈ రాయితీ కల్పిస్తూ నిర్ణ యం తీసుకుందని ఆయన వివరించారు. దీనికి మార్చి 31 చివరి గడువు కాబట్టి ఈ అవకాశాన్ని బూర్గంపాడు మండలంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్నవారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**పరీక్ష కేంద్రానికి విద్యార్థులు అర్ధగంట ముందే చేరాలి : డిఓ కె. ప్రసాద్**

*టేకులపల్లి,మార్చి 04, ప్రజాజ్యోతి :*



ఈ నెల 5వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇన్విజిలేటర్స్ లకు డిఓ కె. ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష రాసే హాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, వారికి టాయిలెట్స్ వాటర్ సంబంధిత మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష రాసే ముందు ఐదు నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నుండి ప్రశ్న పత్రాలను తీసుకురావాలని అన్నారు. మాస్ కాపీయింగ్ పాల్పడేందుకు వీలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో 144 సెక్షన్ అమలు లో ఉంటుందని అన్నారు. పరీక్షలు నిర్వహించే ఆవరణలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు. ఇంటర్ బోర్డు పరీక్ష నియమాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే. బసవమ్మ ఇన్విజి లెటర్స్ పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి

*టేకులపల్లి, మార్చి 04, ప్రజాజ్యోతి :*

సత్వర న్యాయం అందించే ఉద్దేశంతో వహిస్తున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో కేసులు సత్వర పరిష్కారానికి వేదికగా మారుతుందని టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ అన్నారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 5నుంచి 8 వరకు నిర్వహించే మెగా లోక్ అదాలత్ లో పాల్గొనాలని ఎస్సై పోగుల సురేష్ అన్నారు. మంగళవారం టేకుపల్లి పోలీస్ స్టేషన్ లో అయినా మాట్లాడుతూ కేసుల్లో రాజి పడ దగిన వారు ఉచిత న్యాయ సేవ అధికార సంస్థ 5 నుంచి 8 వరకు ఇల్లందు కోర్టులో మెగా లోక్ అదాలత్ ఉందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చలివేంద్రంను ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్



*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 4, ప్రజాజ్యోతి :*
వివిధ అవసరాల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే సందర్శకులకు వేసవి తాపం నుంచి సేద తీరెందుకు గాను మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించారు. మంగళవారం మ ణుగూరు పర్యటనలో భాగంగా మణుగూరు తహసీల్దారు కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రము ను పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో వడగాలలో తీవ్రత అధికంగా ఉంటుందని, వృద్దులు , పిల్లలు తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యంపై దృష్టి సారించాలి

### తల్లిదండ్రుల ఆశలకనుగుణంగా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి

### బాల బాలికలకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన అవసరం

### ఏటీడీవో చంద్రమోహన్



*అశ్వారావుపేట, మార్చి 04, ప్రజాజ్యోతి:*
విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో అత్యున్నత స్థానానికి వెళ్లేందుకు లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానిపై దృష్టి సారిస్తే జీవితంలో మంచి స్థితిలో నిలబడతారని ఏటీడీఓ చంద్రమోహన్ అన్నారు. మంగళవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి . 



రాహుల్ ఆదేశాలతో మండలంలోని సున్నంబట్టి ఏ హెచ్ ఎస్ బాలుర ఆశ్రమ పాఠశాలలో 8, 9, 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థిని ,విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై వివిధ శాఖల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటీడీవో చంద్రమోహన్ మాట్లాడుతూ 8వ, 9వ, 10 తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఆ తర్వాత భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో అందుకు ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందించుకొని కెరీర్ పై అవగాహన కలిగి ఉండటం వలన ఉన్నత విద్య తోపాటు భవిష్యత్తు ఉంటుందన్నారు. తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో విద్యార్థులను చదివించుకుంటున్నారని వారి ఆశలకు అనుగుణంగా విద్యార్థులు కూడా స్పష్టమైన లక్ష్యాన్ని పెట్టుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిఈ బాపనయ్య, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఐటీడీఏ ఏఈ, స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రాంబాబు, సుశీల, బావ్ సింగ్, అరుణకుమారి ,పలువురు అధికారులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కోర్రి వీర స్వామి మృతి

### నివాళులర్పించిన సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్



*ములకలపల్లి, మార్చి 04, ప్రజాజ్యోతి:*
మండలంలోని కుమ్మరిపాడు గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు సిపిఐ ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కోర్రి వీరస్వామి (85 ) అనారోగ్యం తో సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మంగళవారం



సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, మండల నాయకులు వీరస్వామి మృతదేహానికి పార్టీ జెండా ను కప్పి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ లో 1950 నుంచి మన్యం వీరులు నల్లమల్ల గిరి ప్రసాద్, సోయం గంగులు ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ సాయుధ పోరాటం లో కొరియర్ గా పార్టీ సేవలు అందించిన వీరాస్వామి నాటి నుండి నేటి వరకు సిపిఐ పార్టీ నే నమ్ముకున్న నిస్వార్ధ జీవి అని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ పదివేల రూపాయలను ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంగా అందచేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి ఎండీ యూసుఫ్, మాజీ ఎంపీటీసీ కోర్రి భద్రం, నాయకులు నరాటి రమేష్, కట్టం నాగేష్, నల్లమోతు మాదారయ్య, ఇమానీల్, పాయం బాబురావు, బాబు, లక్ష్మి పాల్గొన్నారు.

# పొదెంకు ఎమ్మెల్సీ ఇవ్వాలి

### పరిమి శ్రీనివాసరావు

*భద్రాచలం ,మార్చి 4(ప్రజాజ్యోతి ):*
భద్రాచలం మాజీ యంయల్ ఏ,అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య కు యంయల్ సి ఇవ్వాలని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఓ ప్రకటన విడుదల చేసారు .పదేళ్ల బిఆర్ యస్ పాలన లో ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పొదెం వీరయ్య పార్టీ కు అండగా ఉన్నారని అయన అన్నారు .అటువంటి నిజాయితీగల నాయకుడికి యంయల్ సి కేటాయించి సముచిత స్థానం కల్పించాలని అన్నారు



# చెక్కు కేసు కొట్టివేత

*భద్రాచలం, మార్చి 4, ప్రజాజ్యోతి :*
2017లో సారపాకకు చెందిన చల్లపల్లి నాగేశ్వరరావు, వరంగల్ కు చెం దిన కొత్త ఇందిరపై రూ.20లక్షలు ఇవ్వాలని భద్రాచలం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో చెకౌబౌన్స్ కేసు వేశారు. ఆ కేసు నిరూపణ కాకపోవడంతో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ మంగళవారం కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. కొత్త ఇందిర తరపున న్యాయవాది ముత్యాల కిషోర్, దాసరి కవితలు కేసు వాదించారు.

# రూ.5.20 కోట్ల గంజాయి కాల్చివేత

### 1040 కేజీల గంజాయి దహనం



*కొత్తగూడెం క్రైమ్, మార్చి 4, ప్రజాజ్యోతి :*
ఉమ్మడి ఖమ్మం జి ల్లాలోని ఐదు పోలీస్ స్టేషన్లలో 30 కేసుల్లో పట్టుకున్న 1040 కేజీల గంజాయిని మంగళవారం కాల్చివేశారు. ఖమ్మం జి ల్లా తల్లేడ మండలం గోపాల్‌రావుపేట గ్రామంలో ప్రభుత్వ అమోదాం పొందిన ఎడబ్ల్యుఎం కన్సటింగ్ లిమిటెడ్‌లో గంజాయిని దాహనం చేశారు. ఖమ్మం డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాలతో అశ్వరావుపేట, పాల్వంచ, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు, భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని రూ.5.20 కోట్ల విలువ చేసే గంజాయిని దహనం చేశారు.

# గుర్తుతెలియని శవం లభ్యం



*భద్రాచలం టౌన్, మార్చ్ 4, ప్రజాజ్యోతి :*
గుర్తుతెలియని శవాన్ని భద్రాచలం పోలీసులు మంగళవారం కనుగొన్నారు. పోలీసుల వివరాలు ప్రకారం భద్రాచలం పట్టణం సీతారామచంద్ర స్వామి దేవస్థానంకు సంబంధించిన తానీషా కళ్యాణం మండపం సిఆర్ఓ ఆఫీస్ పైన పబ్లిక్ డార్మెటరీ నందు బాత్ రూమ్ లో ఒక గుర్తుతెలియని డెడ్ బాడీని గుర్తించి భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ రూమ్ కి తరలించారు. మృతుని వివరాలు తెలిసినవారు నెంబర్ 8712682107 కు తెలియజేయగలరని పోలీసులు తెలిపారు.

# ఘనంగా లైన్ మెన్ దినోత్సవ వేడుకలు




*భద్రాచలం టౌన్, మార్చ్ 4(ప్రజాజ్యోతి ):*
లైన్ మన్ దివస్ సందర్భంగా భద్రాచలం టౌన్ సెక్షన్ లో పనిచేసే విద్యుత్ కార్మికులందరికీ సీఎండీ ఆదేశాలమేరకు భద్రాచలం డి ఈ జీవన్ కుమార్,ఏ డి ఇ వేణు,ఏ ఇ రాజారావు ఆధ్వర్యంలో కార్మికులందరికీ ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎండనక, వాననక , రేయింబగళ్లు శ్రమిస్తున్న లైన్ మెన్ అందరికి లైన్ మెన్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రాఘవేంద్రరావు,జగ్గయ్య, రాజేశ్వరావు, త్రినాథ్ రెడ్డి,ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# లైన్ మాన్ దివస్ సందర్భంగా సన్మానం



*టేకులపల్లి, మార్చి 04,ప్రజాజ్యోతి :*
లైన్ మాన్ దివస్ సందర్భంగా బొమ్మనపల్లి క్లస్టర్ పరిధిలోని సులానగర్లో పనిచేస్తున్న లైన్ మాన్ భూక్యా దేవ్సింగ్ ను ఆ శాఖ ఆధ్వర్యంలో కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ ఆదేశాల మేరకు సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరినీ సమావేశం ముందస్తు జాగ్రత్తలు వాడవలసిన పరికరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొమ్మనపల్లి ఏఈ పిండిపూలు బుజ్జి కన్నయ్య, వసీం పాషా, ఎస్ కే యాకూబ్, డి చరణ్, ఏ ఆర్ ఎం లచ్చు, భాష, ఏఎల్ఎం డీ లచ్చు, కుమార్, శ్రీనివాస చారి, శుభ రంజన్, తదితరులు పాల్గొన్నారు.